www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

special edition

సోమవారం | 07.04.2025

స్పెషల్ ఎడిషన్
























తెలంగాణలోని అతిపెద్ద హరిహర క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగాజరిగింది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారాభిషేకం వేద మంత్రలతో నిర్వహించారు. ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మూలమూర్తికి కల్యాణం నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను ఆలయ వెనుక భాగంలోని చైర్మన్ గెస్ట్ హౌస్ వద్ద సుందరంగా అలంకరించిన వేదికపై అర్చకులు, వేద పండితులు అంగరంగ వైభవంగా కల్యాణాన్ని నిర్వహించారు. కన్యాదాతలుగా రాచకొండ భాను కాంతి దంపతులు వ్యవహరించారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో వినోద్‌లు  పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు  సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులతో పాటు శివపార్వతులు, జోగినిలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

– ప్రజానావ, వేములవాడ









